క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు బీజేపీ నేతల పరామర్శ



బాధిత కుటుంబాలకు బియ్యం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల పట్టణంలో కొమ్మగాని రాములు, మల్లికంటి గోపయ్య, ఆవుల కృష్ణయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను ఆదివారం బీజేపీ నాయకులు పరామర్శించారు. కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. పరామర్శించిన వారిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, జిల్లా నాయకులు తాళ్ల నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్‌రెడ్డి, నాగయ్య, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిపల్లి సీతయ్య (55) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.జహీర్, నాయకులు దేవరంగుల వీరన్న, ఖాసీం, సైదులు, పిచ్చయ్య, నాగేశ్వరరావు, దుర్గ పాల్గొన్నారు.

విద్యను వ్యాపారంగా చూడొద్దు

మునగాల: విద్యను వ్యాపారంగా చూడొద్దని, తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వం తరహాలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులపై చట్టం తీసుకురావాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ కోరారు. ఆదివారం ఆయన మునగాలలో విలేకరులతో మాట్లాడారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు కట్టలేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధన సక్రమంగా లేకపోవడంతో ప్రజలు కార్పొరేట్, ప్రైవేట్ సెక్టార్‌ను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు.

బస్సు డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

మునగాల: ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సు డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు రహదారులపై భద్రతా సూచనలు విధిగా పాటించాలని ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం పోలీసుస్టేషన్‌లో మాట్లాడుతూ మూలమలుపుల వద్ద వేగాన్ని నిరోధించాలని సూచించారు. మండల వ్యాప్తంగా బస్సు డ్రైవర్లకు త్వరలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

ఘనంగా కోట మైసమ్మ ఆలయ వార్షికోత్సవం

గరిడేపల్లి: మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో కోట మైసమ్మ ఆలయ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. పురోహితులు రాయపోలు శ్రీరామశర్మ ఆధ్వర్యంలో పూజలు జరిపించారు.

ప్రకటనలకే పరిమితమైన ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు



మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకుబ్

గరిడేపల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ప్రకటనలకే పరిమితమయ్యాయని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకుబ్ ఆరోపించారు. ఆదివారం గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో సీపీఎం మండల కమిటీ సమావేశం సుందర్ భిక్షమయ్య భవన్‌లో తుమ్మల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. యానాల సోమయ్య, జుట్టుకొండ కలమ్మ, దోసపాటి భిక్షం, శ్రీనివాస్, బోయిళ్ల అర్జున్, సైదులు, భిక్షం, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ప్రారంభం

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి, కల్లూరు, దిర్శించర్ల రైతు వేదికల్లో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి జావీద్ ఆదివారం సాయంత్రం 4గంటలకు ఈ రైతు వేదికల్లో రైతు భరోసా కార్యక్రమంపై సీఎం రేవంత్‌రెడ్డి సందేశంపై కాన్ఫరెన్స్ ఉంటుందని పేర్కొన్నారు.

ఘనంగా ఫాదర్స్ డే

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని రెడ్డిబజార్‌లో ఆదివారం ఫాదర్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో గుండా రాంరెడ్డి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, దేవరం శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, రాంరెడ్డి, సంజీవరెడ్డి, పుల్లారెడ్డి రామనరసింహారెడ్డి, వెంకటరెడ్డి, అభిషేక్, ప్రవీణ్, మహేందర్, సాయి పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లు

- బీటీకి నోచుకోని సిరికొండ – రావిపహాడ్ రోడ్డు
- కంకర తేలిన గుండెబోయినగూడెం రహదారి
- రాత్రి వేళలో ప్రయాణించాలంటే భయాందోళన చెందుతున్న గ్రామస్తులు
- నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని వేడుకోలు



మోతె: మోతె మండలంలో సిరికొండ నుంచి రావిపహాడ్ గ్రామానికి వెళ్లే డొంక రోడ్డు ఏళ్లుగా గడుస్తున్నా బీటీగా మారడం లేదు. ప్రజలు గుంతలమయమైన మట్టి రోడ్డుపై ప్రయాణించలేక నరకయాతన పడుతున్నారు. వర్షాలు వస్తే బురద రోడ్డులోనుంచే రాకపోకలు సాగించాల్సిందే. రావిపహాడ్, అప్పన్నగూడెం గ్రామాల ప్రజలు మోతె మండల కేంద్రానికి చేరుకోవాలంటే కాశగూడెం, బుర్కచర్ల గ్రామాల నుంచి సుమారుగా 7కిలోమీటర్లు చుట్టూ తిరిగి మోతె మండల కేంద్రానికి చేరుకోవాల్సి వస్తుంది. అధికారులు, పాలకులు దృష్టి సారించి సిరికొండ నుంచి రావిపహాడ్ వరకు బీటీ వేయాలని కోరుతున్నారు.

బీటీ రోడ్డుగా నిర్మించాలి

రావిపహాడ్ నుంచి సిరికొండ వరకు ఉన్న మెటల్ రోడ్డును బీటీగా మార్చాలి. ఈ రోడ్డుపై లోతైన గుంతలు ఉన్నాయి. ఇరువైపులా కంపచెట్లు దట్టంగా కమ్ముకున్నాయి. రాత్రి వేళ్లలో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును బీటీగా మార్చాలి.

– కొత్తపెల్లి శ్రీనివాసరెడ్డి, రావిపహాడ్

ప్రభుత్వాలు మారినా రోడ్డు మారడం లేదు



రావిపహాడ్ నుంచి సిరికొండ, మోతె మండల కేంద్రానికి వెళ్లడానికి 20 ఏండ్ల నుంచి గుంతల రోడ్డు నుంచే ప్రయాణాలు సాగిస్తున్నాం. ప్రభుత్వాలు మారినా ఈ రోడ్డు మాత్రం బీటీగా మారడం లేదు. ఇప్పటికైనా స్పందించి గుంతలమయమైన డొంక రోడ్డును బీటీగా మార్చాలి.

– అన్నం వెంకటరెడ్డి, రావిపహాడ్

నాలుగు కిలోమీటర్లు నరకమే..

పాలకవీడు: మండలంలోని నర్లెంగులగూడెం, గుండెబోయినగూడెం వెళ్లే ప్రధాన గ్రామీణ లింక్ రోడ్డు అధ్వానంగా మారింది. సుమారు 20ఏళ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డు ఆనవాళ్లు కోల్పోయి కంకర తేలింది. ఈ మార్గం గుండా ప్రయాణించాలంటే నరకంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు స్కూళ్లకు వెళ్లాలన్నా, ప్రజలు ఆస్పత్రులకు వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని వేడుకుంటున్నారు. 20 సంవత్సరాల క్రితం గుండ్లపహాడ్ గ్రామం నుంచి గుండెబోయినగూడెం వరకు సుమారు నాలుగు కిలోమీటర్లు పంచాయతీరాజ్‌శాఖ రోడ్డు నిర్మాణం చేపట్టింది. నేటికీ మరమ్మతులు చేపట్టకపోవడంతో అడుగడుగునా గుంతలు పడ్డాయి. ముఖ్యంగా రైతులు పండించిన ధాన్యం తరలించాలంటే అవస్థలు పడాల్సిందే.



కంకరతేలిన గుండెబోయినగూడెం రోడ్డు

గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలందించాలి



కత్రం చారిటబుల్ ట్రస్ట్ మొబైల్ వైద్యశాల వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

- ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ: గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్యసేవలు అందించి ఆదుకునేందుకు ముందుకు వచ్చిన కత్రం చారిటబుల్ ట్రస్ట్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వైద్యశాల వాహనాన్ని ఆదివారం కోదాడలో ప్రారంభించారు. బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కిష్టాపురానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ కత్రం శ్రీకాంత్‌రెడ్డి ట్రస్ట్‌ను ఏర్పాటు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ట్రస్ట్‌కు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కత్రం శ్రీకాంత్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు వంగవేటి రామారావు, ఆర్డీఓ సూర్యనారాయణ, వైద్యులు జాస్తి సుబ్బారావు, ఏర్నేనిబాబు, సత్యబాబు, సామినేని ప్రమీల, పారా సీతయ్య, ముడియాల భరత్‌రెడ్డి, చక్కెర చిన్నపరెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక వైద్యశాల భవనాన్ని పూర్తిచేయాలి

కోదాడ: పట్టణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందులో భాగంగానే అర్బన్ హెల్త్ సెంటర్ల ఏర్పాటుతో పాటు వాటికి నూతన భవనాలను ఏర్పాటు చేస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. ఆదివారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురంలో నిర్మించనున్న అర్బన్‌హెల్త్ సెంటర్ ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు. పనులు చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

చిరంజీవి జన్మదిన వేడుకల కరపత్రాల ఆవిష్కరణ

కోదాడ : ప్రముఖ సినీనటుడు చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్నగౌడ్, చిరంజీవి యువత జిల్లా నాయకులు ఓరుగంటి పాండు, అబ్బిమళ్ల రవి పాల్గొన్నారు.

పార్టీ సంస్థాగత నిర్మాణానికి కృషిచేయాలి



మాట్లాడుతున్న కొండ హరీష్ గౌడ్

హుజూర్‌నగర్ : ప్రతి బీజేపీ కార్యకర్త పార్టీ సంస్థాగత నిర్మాణానికి కృషి చేయాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అన్ని వార్డుల్లో పోటీ చేస్తుందని, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. భవిష్యత్‌లో రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. అనంతరం బీజేపీ పట్టణ కమిటీ ప్రకటించారు. పట్టణ కమిటీ ఉపాధ్యక్షులుగా పైడమర్రి విజయ్, కొల్లోజు నాగేంద్ర చారి, జనరల్ సెక్రెటరీగా గుండా గోపి, కార్యదర్శులుగా గుగులోతు రవి, చుక్కా హరీష్, కార్యవర్గ సభ్యులుగా యల్లావుల సోమరాజు, రమేష్, సతీష్, బలవంత్ సింగ్, నరసింహ, ఉపేందర్, నాగరాజు, వంశీ, సిసింద్రీ, రంగనాథ్‌లను నియమించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

మోతె: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1992–1993 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం విద్య నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించారు.

చిలుకూరులో

చిలుకూరు: మండలంలోని నారాయణపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1999–2000 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య, అప్పటి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నర్సయ్య, శ్రీనివాస్‌రావు, పరమేష్, రవిచందర్, నారాయణపురం శ్రీను, పూర్వ విద్యార్థులు కీసర నాగరాజు, కొల్లయ్య, లింగస్వామి, ఎంఎస్ నాగలక్ష్మి, సరిత పాల్గొన్నారు.



నారాయణపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఇంటింటి ప్రచారం



గ్రంథాలను పంపిణీ చేస్తున్న సమితి సభ్యులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని కూచిపూడిలో కోదాడ త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం త్రైత సిద్ధాంత గ్రంథాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన గ్రంథాల ధర్మాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, శైలజ, శివరామకృష్ణ, నర్సింహారావు ఉన్నారు.

బొడ్రాయికి పూజలు

మఠంపల్లి: మండలంలోని కామంచికుంటతండాలో బొడ్రాయి, ఆంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభ వార్షికోత్సవాన్ని ఆదివారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. అర్చకులు సహస్ర ఘటాభిషేకం, క్షీరాభిషేకం, పాలాభిషేకం, దీపారాధన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు బోనాలు సమర్పించారు. గ్రామానికి చెందిన బానోతు నాగేశ్వరరావు తనతండ్రి చాంప్లానాయక్, తమ్ముడు శ్రీను నాయక్‌ల జ్ఞాపకార్థం సుమారు 2వేల మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దారావత్ సునీతాలాలు నాయక్, దేవాలయ కమిటీ చైర్మన్, శంకర్‌నాయక్, సుక్కో నాయక్, సైదానాయక్, నాగునాయక్, రవినాయక్, ఉదయ్‌నాయక్, చంటినాయక్, గోపి, సక్రుపాయక్, కాల్యానాయక్, రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఆలయానికి చేరుకుంటున్న మహిళలు

ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

చిలుకూరు: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిర్వహించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు కొండపల్లి ఆంజనేయులు మాదిగ కోరారు. ఆదివారం చిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 7వ తేదీన గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముందస్తుగా సమావేశాలు నిర్వహించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందుకూరి ఏసు మాదిగ, చిలక సైదులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యారాజ్, మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరి బాబు, జిల్లా, మండల నాయకులు కందుకూరి శ్రీను, వెంకటయ్య, సైదులు, ధనమూర్తి, నరసయ్య, నరేష్, గాంధీ, నాగరాజు, నాగలక్ష్మయ్య, కాంతారావు, తిరుపతి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండ ఎమ్మార్పీఎస్ కమిటీని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి రాజు మాదిగ సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోమపంగు గాంధీ, ప్రధాన కార్యదర్శిగా పులి తిరపతిబాబు, ఉపాధ్యక్షులుగా సోమపంగు శ్రీకాంత్, పులి ప్రవీణ్ కార్యదర్శులుగా నాగశేఖర్, మహేష్, ప్రచార కార్యదర్శులుగా జీవన్,లాజర్, సహాయ కార్యదర్శులుగా రమేష్, బాబు గౌరవ సలహాదారులుగా పోయిల భిక్షం, మైసయ్య, కనకరత్నంలను ఎన్నుకున్నారు. అనంతరం వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు, సూరవరపు శంశీ, పులి రాజారావు, బుల్లయ్య, తిరపతయ్య, సుందర్‌రావు, రంగయ్య, వెంకటి తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున సోమవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రూరల్ ఏఈ ఎస్‌కె.సైదా ఆదివారం తెలిపారు. గృహ, పరిశ్రమల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సేవా రంగంలో నేరేడుచర్ల వాసవి క్లబ్ అగ్రస్థానం



అంగన్‌వాడీ, ఆశ వర్కర్లను సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : సామాజిక సేవా రంగంలో నేరేడుచర్ల వాసవి క్లబ్ అగ్రస్థానంలో ఉందని వాసవి క్లబ్ ఐఈసీ ఆఫీసర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నేరేడుచర్లలోని డాన్ టూ డెస్క్ కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్లలో వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అంతకుముందు ఉపేంద్ర, సీతమ్మ, వెంకటయ్య, ఝాన్సీలను సన్మానించారు. కార్యక్రమంలో లకుమారపు మల్లయ్య, సతీష్, గెల్లి లక్ష్మీనర్సింహారావు, కందిబండ శ్రీనివాస్‌రావు, లక్ష్మణ్, వాసంతి, శ్రీలత, కోటేశ్వర్‌రావు, కృష్ణ, సుమంత్, జ్యోతి, వాసు, కవిత, రాము, ఊర్మిళ, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, నటరాజ్, అశోక్, గోపాలకృష్ణ తదితరులున్నారు.

ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

మోతె: హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఈనెల 17న ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా వాల్‌పోస్టర్‌ను ఆదివారం మోతె మండలంలోని రావిపహాడ్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల సైదులు మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న హత్యాకాండను నిలిపివేయాలన్నారు. 2026 మార్చి వరకు గడువు విధించి నక్సలైట్లను నిర్మూలిస్తామని ప్రకటించడం ప్రజాహక్కులను కాలరాయడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం కాల్పులు విరమించి మావోయిస్టు పార్టీతో చర్చలకు రావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొడపంగి ముత్తయ్య, కొత్తపల్లి ఉప్పలయ్య, శ్రీనివాసరెడ్డి, కోట వెంకటరెడ్డి, శీలం వెంకన్న, కొడిదల యల్లయ్య, శివరాత్రి ఇద్దయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



సూర్యాపేటలోని బ్రాహ్మణ కల్యాణ మండపంలో యోగా విన్యాసాలు చేస్తున్న మహిళలు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతిఒక్కరూ తప్పనిసరిగా యోగా నేర్చుకొని ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఉండ్రుగొండ గిరిదుర్గం చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి అన్నారు. ఆదివారం సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని బ్రాహ్మణ కల్యాణ మండపంలో ముందస్తు 11వ అంతర్జాతీయ యోగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ రోజుల్లో మానసిక, శ్వాసకు సంబంధించి చాలామంది ఇబ్బంది పడుతున్నారు. ప్రతి వ్యక్తికి వ్యాయామం, యోగా చేయడంతో కండరాలు కదలిక వచ్చేసి శ్వాసకు సంబంధించిన ఇబ్బంది లేకుండా శరీరంలోని ప్రతి అణువణువూ రక్త ప్రసరణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దంత వైద్యులు నిర్మల్‌కుమార్, ఆయుర్వేదిక్ ఆయుష్ శాఖ అధికారి రాంప్రసాద్, సంత్ నిరంకార్ సంస్థ సూర్యాపేట అధ్యక్షురాలు కదారి సరళ, యోగా గురువు చాడ పాపిరెడ్డి, సాధకులు భాస్కరాచారి, సుదర్శన్‌రెడ్డి, సుధాకర్, శేఖర్, మల్లారెడ్డి, గోరంట్ల శ్రీనివాస్, మమత, కళ్యాణి, జ్యోతి, మంజుల, పద్మ, సుజాత, శ్రీదేవి, దివ్య, ఉమా, రజిత, బాణాల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మురళీకృష్ణ, ధనలక్ష్మి, అనిత, కవిత, కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురంలో కంఠమహేశ్వర ఆలయం ప్రతిష్ఠించి 16 రోజులైన సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

వైభవంగా శతఘటాభిషేకం

చివ్వెంల : మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీలక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఆదివారం జ్యేష్ఠ మాసం సందర్భంగా శత ఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు. మేకతీర్థం, సరస్వతి పుష్కర తీర్థం వంటి పవిత్ర జలాలతో స్వామి వారికి అభిషేకం జరిపించారు.

ప్రమాదకరంగా కంపచెట్లు

చిలుకూరు: చిలుకూరు నుంచి దూదియాతండా, దూదియాతండా నుంచి జానకీనగర్ రోడ్డు, నారాయణపురం రోడ్డు, సీతారాంపురం జాతీయ రహదారి నుంచి నారాయణపురం వెళ్లే దారిలో కంపచెట్లు రోడ్డును కమ్మేశాయి. మూలమలుపుల వద్ద ఎదురుఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వెంట ఉన్న కంపచెట్లు తొలగించాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.



సీతారాంపురం గ్రామ శివారులోని నారాయణపురం రహదారిలో రోడ్డు వెంట పెరిగిన కంపచెట్లు



నారాయణపురం గ్రామ శివారులో..



సీతారాంపురం వద్ద..